బట్టు అంజయ్య స్మారక భవన్ వద్ద ఆందోళన చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

రైతులకు నాణ్యమైన సీడ్స్ పంపిణీ చేయాలి

మహబూబాబాద్/గార్ల, మే 30 : వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం రైతులకు నాణ్యమై న సీడ్స్‌ను పంపిణీ చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సాగుకు అనుగుణంగా విత్తనాలను పంపిణీ చేయాలని గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక బట్టు అంజయ్య స్మాకర భవన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసి, వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిందని మండిపడ్డారు. అనంతరం చింత వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ ఇస్తేనే వ్యవసాయ రంగం మనుగడలో ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధు రైతులకు సర్వరోగ నివారిణిగా పని చేసిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రేంవత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి జూన్ 1 నుంచి 10 వరకు మండల కేంద్రాల్లో ఆందోళనలు, ధర్నాలు, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ సక్రు, కార్యవర్గ సభ్యులు ఉడుగుల లింగన్న, తోకల వెంకన్న, టీ సమ్మన్న, చిర్ర యాకన్న, ఎన్ ఉపేందర్ పాల్గొన్నారు. కాగా, నకిలీ విత్తనాలు, ఎరువులు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ గార్ల లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందజేశారు. నాయకులు గౌని మల్లేశం, చంద్రయ్య, భద్రయ్య, శంకర్ పాల్గొన్నారు.

పాగాకు ఉత్పత్తుల నుంచి పిల్లలను రక్షించాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్, మే 30 : పొగాకు ఉత్పత్తుల నుంచి పిల్లలను రక్షించాలని డీఎంహెచ్‌వో బీ కళావతిబాయి అన్నారు. గురువారం ఐడీవోసీలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సూచించారు. పొగాకు ఉత్పత్తులను మానేయాలనుకునే వారికి కౌన్సెలింగ్, హెల్ప్‌లైన్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు చేయాలి

గూడూర, మే 30 : ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష అన్నారు. గురువారం అయోధ్యపురం పీహెచ్‌సీ పరధి గూడూరు సబ్‌యూనిట్ కేంద్రంలో వైద్యసిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలో గర్భిణులను గుర్తించి ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవం చేసుకునేలా పోత్సహించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డాక్టర్ యమున, యూనిట్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది లోక్యా, కోమల, గణేశ్, కృష్ణ, రజిత పాల్గొన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- హెచ్ఎంలు క్షేత్రస్థాయిలో పని చేయించాలి
- అదనపు కలెక్టర్ లెనిన్ వచల్ టోఫెల్

నెల్లికుదురు, మే 30 : అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో ప్రధానో పాధ్యాయులు, కమిటీ చైర్మన్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ లెనిన్ వచల్ టోఫెల్ హెచ్చరించారు. మండలంలోని మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రావిరాల, పార్వతమ్మగూడెం ప్రాథమి కోన్నత పాఠశాల, నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మండల ప్రత్యేకాధికారి మరియన్నతో కలిసి గురువారం పనుల పురోగతిని అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనులు పురోగతిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఎందుకు జరగడంలేదో అడిగి తెలుసుకున్నారు. పది రోజుల్లో పాఠశాలలు తెరుచుకుంటాయని, అయినా ఇంతవరకు కనీసం 75 శాతం పనులు కూడా పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో మొత్తం 31 పాఠశాలల్లో రూ.1.11కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలలు ప్రారంభంనాటికి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఇందులో ఎవరూ నిర్లక్ష్యం వహించినా సహించేదిలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, డీఈఈ(ఆర్‌అండ్‌బీ)రాజేంద్ర, ఏఈఈ(ఆర్‌అండ్‌బీ) రాజు, హెచ్ఎం స్వప్న, లింగారెడ్డి, నరేందర్, సోమయ్య పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లెనిన్ వచల్ టోఫెల్

తొర్రూరు : పనులను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

పాఠశాలలో పనులను పూర్తి చేయాలి

కేసముద్రం: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ డీఆర్‌డీవో వాంతకుమారి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో హెచ్ఎంలు, కాంట్రాక్టర్లతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పనులు జరిగిన విధంగా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించాలని సూచించారు. జూన్ 5లోపు పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ రాజలింగం, నోడల్ ఆఫీసర్లు కొత్త జగన్‌మోహన్‌రెడ్డి, మంగతాయి, ఎంపీవో ప్రసాద్, విజయ సుశీల, మానస, ఖాధర్, రాజవీర్ పాల్గొన్నారు.

వేగవంతంగా పనులు పూర్తి చేయాలి : డీఈవో

తొర్రూరు : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం మంజూరు చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సూచించారు. గురువారం మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించి పనుల తీరును పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలు ప్రారంభమయ్యే లోపు జూన్ 1 వరకు ఖచ్చితంగా పనులను పూర్తి చేయించాలని, లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ ఆదేశాలతో చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పూరి చేసి నూతన విద్యా సంవత్సరంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని చెప్పారు. విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజే యూనిఫాం అందించాలని మహిళా సంఘాలను ఆదేశించారు. పాఠ్య పుస్తకాలను బడిబాట కార్యక్రమంలో పాఠశాలకు చేర్చి విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. ఎంఆర్సీ కార్యాలయాన్ని సందర్శించి సీఆర్పీలకు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్‌కు పలు సూచనలు చేశారు. మండలంలోని జయంతి కాలనీ, వెలికట్ట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్,ఎంపీపీఎస్ పాఠశాలలు, యూనిఫాం కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ప్రధానోపాధ్యాయుడు మహంకాళి బుచ్చయ్య, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ వరలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ వెల్తూరి మల్లేశం, కల్పన, రాధిక, వీణ, భాస్కర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రెడ్యా పరామర్శ

డోర్నకల్: బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

డోర్నకల్/నర్సింహులపేట/చిన్నగూడూరు, మే 30 : డోర్నకల్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు వెంకటమ్మ మనవరాలు శాలిని(23) ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, వార్డు కౌన్సిలర్లు కొండేటి హేమ చంద్రశేఖర్, బోరగల్ల శరత్ బాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మారబోయిన రాంభద్రం, షేక్ అజిత్ మియా, బీఆర్ఎస్ నాయకులు కందుల మదు, తేజావత్ రమేశ్, ముక్క నాగేశ్వరావు, రహీం పాల్గొన్నారు. కాగా, నర్సింహులపేట మండలంలోని బంజార పత్తిని తండాలో గుగులోత్ ద్వాలి, బానోత్ భరత్, వీరన్న వివిధ కారణాలతో మృతి చెందగా బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గుగులోత్ మాదిరకాలు, నాయకులు వీరన్న, మారపంగు వీరన్న, పాపారావు, నర్సయ్య, భిక్షం, సైదులు, ఉమానాయక్, వీరన్న ఉన్నారు. అలాగే, చిన్న గూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ మంగపతిరావుకు ఇటీవల గుండెపోటు రాగా ఖమ్మం దవాఖానలో స్టంట్‌వేసి చికిత్స అందిస్తున్నారు. అలాగే, ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన నాయకుడు ఎడ్ల మల్లయ్య సతీమణి పూలమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా బాధిత కుటుంబాలను ఖమ్మంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. ఆయన వెంట మైనార్టీ జిల్లా నాయకులు ఆయూబ్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌రావు, వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

జెండా ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

గార్ల/కేసముద్రం, మే 30 : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గార్ల, కేసముద్రం మండల కేంద్రాల్లో గురువారం వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, మండల కార్యదర్శి జల్లె జయరాజ్, నాయకులు దాసు, రమేశ్, చాగంటి కిషన్, ముల్కు మురళి, గుంజపొడుగు శ్రీను, జాటోత్ మంగిలాల్, సంఘ రవి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలి

దంతాలపల్లి : నిదానపురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో

దంతాలపల్లి, మే 30 : వానకాలం పంటల సాగు కోసం విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏఈవోలు దీక్షిత్‌కుమార్, సందీప్ సూచించారు. గురువారం మండలంలోని తూర్పుతండా, నిదానపురం గ్రామాల్లో పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గుర్తింపు ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలన్నారు. దుకాణదారుడి నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రైతులు ఆయిల్ ఫాం పంటపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

డోర్నకల్, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి మురళి మోహన్, ఎస్సై తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని ముల్కలపల్లి, మన్నెగూడెం, చిలుక్కోయల పాడు గ్రామాల్లో విత్తనాల దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఎంఆర్పీలకే విత్తనాలు విక్రయించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వ్యాపారులపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, NEELOFOR, D/o KHAJA AZEEM UDDIN R/o 11-23-1310, L.B. Nagar, Warangal, Warangal Urban-506002, Telangana, India. I have Changed My Name to **NEELOFOR JAHAN** and Solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

లింకు ఓపెన్ చేయగానే.. బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మాయం

మహబూబాబాద్ రూరల్, మే 30 : బ్యాంకు ఖాతా నుంచి డబ్బు మాయమైన సంఘటన మండల శివారు గడ్డిగూడెం తండాలో చోటు చేసుకుంది. బాధితుడు ధరావత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. యూనియన్ బ్యాంకు నుంచి బాధితుడి ఫోన్‌కు ఓ లింకు వచ్చింది. దానిని ఓపెన్ చేయగానే కొంత సమయం తర్వాత ఖాతా నుంచి మొదట రూ.50 వేలు కట్ చేసినట్లు మెసేజ్ వచ్చింది. మరో 10 నిమిషాల తర్వాత రూ.60 వేల కట్ అయ్యాయి. వెంటనే బ్యాంకుకు వెళ్లి సమాచారం ఇచ్చారు. బ్యాంకు మేనేజర్ సెల్ ఫోన్‌కు వచ్చిన లింకును ఓకే చేసినందుకే డబ్బులు కట్ అయినట్లు తెలిపారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కురవి: చింతపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు

తాగునీటి కోసం తండావాసుల తండ్లాట

కేసముద్రం, మే 30 : మండలంలోని నారాయణపురం శివారు చెరువుకొమ్ము తండాలో గిరిజనులు తాగునీటి కోసం తండ్లాడుతున్నారు. తాగు నీరు అందించాలని కోరుతూ గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండా సమీపంలో ఉన్న సోలార్ పంపు ద్వారా వచ్చే నీటిని తాము తాగునీటిగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అయితే 3 నెలల క్రితం సోలార్ పంపు ట్యాంక్ శిథిలావస్థకు చేరగా, అప్పటి నుంచి తాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి, సోలార్ వాటర్ ట్యాంక్ కు మరమ్మతు చేసి, తాగు నీరు అందించాలని కోరుతున్నారు.

చింతపల్లి గ్రామంలో..

కురవి : చింతపల్లి గ్రామానికి చెందిన మహిళలు తాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలు, బకెట్లతో ధర్నా నిర్వహించారు. మిషన్ భగీరథ నీరు మురికిగా వస్తున్నాయని తెలిపారు. గతంలో చింతపల్లి గ్రామ పంచాయతీకి ఉన్న బావిని మరమ్మతు చేయించి, తాగు నీరు ఇవ్వాలని కోరారు.

కేసముద్రం : నిరసన తెలుపుతున్న చెరువుకొమ్ము తండావాసులు

ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబరం

పాలకుర్తి, మే 30 : మండలంలోని చెన్నూరు గ్రామంలో జనగామ డీవైఎస్‌వో ఆధ్వర్యంలో ఈనెల 1వతేదీ నుంచి 30 వ తేదీవరకు నిర్వహించిన క్రీడాకారుల శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. క్రీడాకారులకు గ్రామానికి చెందిన మొలుగూరి యాకయ్య క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. యాకయ్య మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు ఎంతో దోహద పడుతాయన్నారు. జిల్లా యువజన క్రీడాకారుల అధికారి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలన్నారు. సీనియర్ క్రీడాకారులతో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆకారపు ఉపేందర్, బాలబోయిన నరేశ్, మొలుగూరి రవి, జోడు సంతోష్, జోగు వెంకన్న, నారగాని ఎల్లయ్య, మొలుగూరి వెంకన్న, బండారి ప్రశాంత్, పొలాస సోమయ్య, ఎస్‌కే షాదిక్ తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న యాకయ్య

చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

వివరాలు వెల్లడించిన ఏసీపీ అంకిత్‌కుమార్

జనగామ చౌరస్తా, మే 30 : జనగామ మండలంలోని యశ్వంతాపూర్ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ కేబుల్ వైర్ తనిఖీ చేయడానికి ఉపయోగించే రూ.15లక్షల విలువైన డిజీ ట్రాక్ యంత్రాన్ని చోరీ చేసిన నిందితుడిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఏసీపీ అంకిత్‌కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు గురువారం అర్బన్ పీఎస్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి అరెస్టుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అంబేద్కర్‌నగర్ జిల్లా, జహంగీర్ గంజ్ పీఎస్ పరిధిలోని ధన్‌సూర్‌పూర్ గ్రామానికి చెందిన సోనూ యాదవ్ (22) బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాడు. ఇంటి దగ్గర ఖాళీగా ఉండడంతో తన సోదరుడు దీపుయాదవ్ బీఎస్ఎన్ఎల్ కేబుల్ వైర్‌ను తనిఖీ చేసే భగవతి కన్‌స్ట్రక్షన్ అండ్ సప్లై కంపెనీలో మెషిన్ ఆపరేటర్‌గా జనగామ మండలంలోని యశ్వంతాపూర్‌లో ఉద్యోగంలో చేర్పించాడు. ఇక్కడ సోనూ యాదవ్‌కు వరుసకు సోదరుడయ్యే బాసిస్ట్ యాదవ్ అనే లేబర్ వర్కర్ పరిచయమయ్యాడు. వీరిద్దరూ కలిసి ప్రతిరోజు యశ్వంతాపూర్ వద్ద డిజిట్రాక్ యంత్రం ద్వారా బీఎస్ఎన్ఎల్ కేబుల్ వైర్లను తనిఖీ పూర్తి చేసిన తర్వాత మద్యం సేవించి జల్సా చేసేవారు. వచ్చే జీతం డబ్బులు సరిపడకపోవడంతో రూ.15లక్షల విలువ గల డిజీ ట్రాక్ యంత్రాన్ని గత డిసెంబర్ 8వ తేదీన చోరీ చేసి ఉత్తర ప్రదేశ్‌లోని తమ బంధువు అయిన ధారాదేవి ఇంట్లో దాచిపెట్టారు. అనంతరం డిజీ ట్రాక్ యంత్రం చోరీకి గురైందని సోనూయాదవ్ కంపెనీ వారికి చెప్పి సొంతూరుకు వెళ్లాడు. జరిగిన చోరీపై అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఎం భరత్, ఏఎస్సై శ్రీనివాసరాజు, క్రైమ్ కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, కరుణాకర్, రామన్న కలిసి ఉత్తరప్రదేశ్‌కు వెళ్లి మధ్యవర్తుల ద్వారా కేసు దర్యాప్తు చేయడంతో నిందితుడు సోనూ యాదవ్ తన నేరం అంగీకరించినట్లు ఏసీపీ అంకిత్‌కుమార్ వెల్లడించారు. ఆ తర్వాత నిందితుడు నుంచి డిజీ ట్రాక్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభకనబర్చిన సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై భరత్, సిబ్బందిని ఏసీపీ అంకిత్‌కుమార్ అభినందించారు.

ఆర్థిక సాయం..

పాలకుర్తి, మే 30 : మండల కేంద్రానికి చెందిన 2004-2005 విద్యా సంవత్సరంలోని పదో తరగతికి చెందిన మారోజు శ్వేత తండ్రి దేవేంద్రచారి ఆరేళ్ల క్రితం మృతి చెందాడు. శ్వేత భర్త జగదీశ్ నెల క్రితం మృతి చెందాడు. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో శ్వేతతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.40వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండును గురువారం ఆమెకు అందజేశారు. అదేవిధంగా మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. రాపాక అనిల్‌కుమార్, జీడి నరేందర్, ఈర్ల ప్రకాశ్, గాదెపాక కిరణ్‌కుమార్, ఆంజనేయులు, వడ్లకొండ కుమార్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌నకు విద్యార్థుల ఎంపిక

పాలకుర్తి, మే 30 : మండల కేంద్రానికి చెందిన దేశబోయిన మానస స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. మానస నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌నకుకు ఎంపికైనట్లు హెచ్ఎం సాయం శోభారాణి గురువారం తెలిపారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు ఓరుగంటి రమేశ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

నేరడ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిబ్బంది

'వెంటనే జీతాలు మంజూరు చేయాలి'

కురవి, మే 30 : నేరడ గ్రామ పంచాయతీ సిబ్బంది పది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పంచాయతీ మొత్తం 11 మంది సిబ్బంది ఉండగా అందులో ఆరుగురు మల్టీ పర్పస్ ఉద్యోగులు ఉన్నారు. మూడు రోజులు క్రితం నర్సరీ పరిశీలించడానికి వచ్చిన ఎంపీడీవో, ఎంపీవో కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్లను వారు కలిసి జీతాలు చెల్లించాలని కోరగా పట్టించుకోకపోవడంతో గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. 10 నెలలు జీతాలు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించాలని కోరారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ఇంటి కన్నె గ్రామస్తులు

ప్రభుత్వ భూమిని కాపాడాలి

కేసముద్రం, మే 30 : మండలంలోని ఇంటికన్నె గ్రామంలో సర్వే నెంబర్ 23లోని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ గ్రామస్తులు గురువారం తహసీల్దార్ దామోదర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ భూమిలో మట్టిని తవ్వి గ్రామంలో పోశారు. అయితే, బుధవారం రాత్రి ఆ భూమిలో పెద్ద పెద్ద రాళ్లను వేశారని. దాన్ని చదను చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో అయితే సారయ్య, రాజుల పాటి మల్లయ్య, దొమ్మటి దేవేందర్‌గౌడ్, శ్రీనివాస్‌నాయక్, మిట్టగడుపుల యాకయ్య, గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూములకు పట్టాలు

గార్ల, మే 30 : గార్ల పెద్ద చెరువు కబ్జాకు గురైదని, రెవెన్యూ అధికారులు మాయాజలంతో కబ్జాదారులకు పట్టాలు చేసినట్లు సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి ఆరోపించారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ అండతో కబ్జాదారులు శిఖం భూమి పట్టాలు చేయించుకునారన్నారు. గార్ల పెద్ద చెరువు సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, సుమలత, వీర్యా నాయక్, రాంబాబు పాల్గొన్నారు

స్కూటీ డిక్కీలో నుంచి రూ. 2లక్షల అపహరణ

మహబూబాబాద్ రూరల్, మే 30 : పార్కింగ్ చేసిన స్కూటీ డిక్కీలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు రెండు లక్షల రూపాయలు అపహరించిన సంఘటన గురువారం పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. కురవి మండలం బంచరాయి తండాకు చెందిన బాధితుడు లునావత్ గల్కీ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రంలోని అన్నపూర్ణ కాంప్లెక్స్‌లోని ఎస్‌బీఐలో శ్రీ హనుమాన్ స్వయం సహాయక గ్రూపు పేరున రూ.2లక్షల రుణం తీసుకుని, వాటిని డ్రా చేసి తన తమ్ముడు కుమారుడైన రంజిత్‌తో కలిసి స్కూటీ డిక్కీలో పెట్టుకున్నట్లు తెలిపాడు. అలాగే, తమ బంధువు విజయ ఉపాధి హామీ డబ్బులు ఖాతాలో పడ్డాయో లేదో తెలుసుకునేందుకు ఇందిరా సెంటర్‌లోని ఓ బ్యాంకు ముందు స్కూటీని పార్కింగ్ చేసి లోపలికి వెళ్లినట్లు చెప్పాడు. తిరిగి వచ్చి తండాకు బయలు దేరగా మార్గమధ్యలో పెట్రోల్ బంకు వద్ద పెట్రోల్ కోసం ఆగి డిక్కీ తెరువగా అందులో ఉన్న రూ.రెండు లక్షలు కనబడలేదు. వెంటనే బంధువులకు సమాచారం ఇచ్చారు. డ్రా చేసిన కొద్ది సేపటికే డబ్బులు మాయం కావడంతో బాధితుడు కన్నీరు మున్నీరుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రైతు ఆత్మహత్య

సంగెం, మే 30 : పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముమ్మిడివరం గ్రామానికి చెందిన దామెరుప్పుల సార య్య(70) తన ఇద్దరు కుమారులు రాజేశ్వర్, విజయ్‌కుమార్‌కు భూమిని పంచి ఇచ్చాడు. చిన్న కుమారుడు విజయ్‌కుమార్ భార్య, తన తండ్రి సారయ్యకు చెప్పకుండా హనుమకొండకు చెందిన నిమ్మగాని శేఖర్‌రావు, విజయలక్ష్మి వద్ద తన భూమి పట్టాపాసు పుస్తకం పెట్టి రూ 1,50,000 లు తీసుకున్నాడు. విషయం తెలిసి అతడి భార్య గొడవ పెట్టుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కాగా, సారయ్య గ్రామానికి చెందిన ఇద్దరు పెద్ద మనుష